## రిపోర్టర్లు కావలెను

పత్రిక ప్రారంభించిన అతి స్వల్ప కాలంలోనే అత్యధిక మంది పాఠకుల మన్ననలు పొందుతూ ముందుకు దూసుకెళ్తున్న క్విక్ టుడే దినపత్రికలో పనిచేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుంచి రిపోర్టర్లు కావలెను

అనుభవం ఉన్నవారికి మాత్రమే ప్రాధాన్యం

EDITOR:
G.BUCHI REDDY
8125972476



quicktodaynews.com RNI NO : TELTEL/2023/86487

# క్విక్ టుడే

QUICK TODAY తెలుగు దినపత్రిక






క్విక్ టుడే దినపత్రికలో ప్రకటనల కోసం సంప్రదించండి..
8125972476



మల్కాజిగిరి | సంపుటి : 3 | సంచిక : 140 | శుక్రవారం | 13-02- 2026 | వెల: 3 రూ./- | పేజీలు : 8

MALKAJGIRI | Volume: 3 | Issue: 140 | Friday | 13-02- 2026 | Price: ₹3/- | Pages: 8




### ఎర్రకోట దాడి వెనుక
## జైషే హస్తం

**నవంబర్ 9 నాటి దాడిలో 15 మంది మృతి**

**జైషేపై ఐరాస సంచలన నివేదిక వెల్లడి**

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి12:**
పాకిస్థాన్ కేంద్రంగా పనిచేస్తున్న జైషే మహమ్మద్ (జేఈఎం) ఉగ్రవాద సంస్థపై ఐక్యరాజ్యసమితి (యూఎన్) సంచలన నివేదికను విడుదల చేసింది. గతేడాది ఢిల్లీలోని ఎర్రకోట సమీపంలో జరిగిన ఉగ్రదాడి

మిగతా 2లో



### పదిన్నరేళ్లు
# నేనే సీఎం

## 2029 ఏప్రిల్‌లో జమిలి ఎన్నికలు



**అప్పడే తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు**

**బుల్లెట్ ట్రైన్ హబ్ గా హైదరాబాద్ నగరం**

**ఫ్యూచర్‌సిటీ, ఎయిర్‌పోర్టు సమీపంలో 500-700 ఎకరాలు**

**నా ప్రభుత్వంలో ఫోన్ ట్యాపింగ్ అనేది లేదు**

**కిషన్ రెడ్డి లేఖ రాస్తే ట్యాపింగ్ కేసు సీబీఐకి**

**నిబంధనల ప్రకారమే సింగరేణి టెండర్లు**

**ఢిల్లీలో మీడియాతో ఇష్టాగోష్టిలో రేవంత్ రెడ్డి**

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి12:**
2029 ఏప్రిల్‌లో జమిలి ఎన్నికలు జరుగుతాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. అప్పుడే తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు ఉంటాయని పేర్కొన్నారు. పదిన్నరేళ్ల పాటు తానే ముఖ్యమంత్రిగా కొనసాగుతానని, తనకు రాష్ట్రంలో ఎవరూ పోటీ లేరని ఆయన ధీమా వ్యక్తం చేశారు. నియోజకవర్గాల పునర్విభజన జరుగుతుందని ఆయన వెల్లడించారు. నూటికి నూరు శాతం తన ప్రభుత్వంలో

మిగతా 2లో



### కేంద్ర మంత్రులతో
## సీఎం భేటీ

**అదనంగా 18 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనండి**

**బకాయిలు రూ.1,468.94 కోట్లను విడుదల చేయండి**

**కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషికి సీఎం రేవంత్ వినతి**

**కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో రేవంత్ భేటీ**

**గాంధీసరోవర్ ప్రాజెక్ట్ శంకుస్థాపనకు రండి**

**కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌కు ఆహ్వానం**

**మామునూరు ఎయిర్‌పోర్టు పనులు ప్రారంభించండి**

**కేంద్రమంత్రి రామ్మోహన్‌కు సీఎం రేవంత్ వినతి**

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి12:**
దేశ రాజధాని న్యూఢిల్లీలో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి పర్యటన బిజీ బిజీగా సాగుతోంది. ఇప్పటికే పలువురు కేంద్ర మంత్రులను సీఎం రేవంత్ రెడ్డి కలిశారు. కేంద్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషితో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి

మిగతా 2లో

### ఓటరు తీర్పు
## ఎటువైపు?



**నేడే మున్సిపల్ ఓట్ల లెక్కింపు**

**ఉదయం 8 గంటల నుంచి కౌంటింగ్ ప్రారంభం**

**116 మున్సిపాలిటీలు, 7నగర కార్పొరేషన్లలో లెక్కింపు**

**ఫలితాలపై అభ్యర్థులలో ఉత్కంఠ**

**కౌంటింగ్ కేంద్రాల పరిసరాల్లో 163 సెక్షన్**

**హైదరాబాద్, ఫిబ్రవరి12 (క్విక్ టుడే న్యూస్):**
మున్సిపాల్టీలు, కార్పొరేషన్లలో ఓట్ల లెక్కింపునకు ఎన్నికల సంఘం విస్తృత ఏర్పాట్లు చేసింది. బ్యాలెట్ బాక్సుల్లో నిక్షిప్తమైన ఓటర్ల తీర్పు నేడు వెల్లడి కానుంది. ఉదయం 8 గంటల 123 కేంద్రాల్లో లెక్కింపు జరగనుంది. రాష్ట్రవ్యాప్తంగా 116 మున్సిపాల్టీల్లో 28 లక్షల 4వేల 274 ఓట్లు 7 కార్పొరే షన్లలో లక్ష 5 వేల 132 ఓట్లు లెక్కించాల్సి ఉంది. స్ట్రాంగ్ రూముల్లో 16 వేల 31 బ్యాలెట్ బాక్సుల్లో ఓట్లను భద్రపరిచారు.ఓట్ల లెక్కింపు ప్రక్రియ, ఫలితాల వెల్లడికి సంబంధించిన మార్గదర్శకాలపై అధికారులకి రాష్ట్ర ఎన్నికల సంఘం స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. ఉదయం 8 గంటలకు పోస్టల్ బ్యాలెట్ లెక్కింపుతో ఓట్ల లెక్కింపు

మిగతా 2లో



### సింగరేణి సీఎండీగా
## బుద్ధప్రకాశ్

**హైదరాబాద్, ఫిబ్రవరి12 (క్విక్ టుడే న్యూస్):**
సింగరేణి సంస్థ చైర్మన్, ఎండీగా నియమితులైన సీనియర్ ఐఏఎస్ అధికారి డాక్టర్ జ్యోతి బుద్ధ ప్రకాష్ గురువారం హైదరాబాద్ సింగరేణి

మిగతా 2లో



### 10 రోజుల్లో ఉద్యోగులకు
## కొత్త ఆరోగ్య పథకం

**అపరిమిత వైద్య సేవలు అందేలా ఈహెచ్ఎస్ స్కీమ్**

**ఉద్యోగుల హెల్త్‌కేర్ ట్రస్ట్ సమావేశంలో సీఎస్ వెల్లడి**

**హైదరాబాద్, ఫిబ్రవరి12 (క్విక్ టుడే న్యూస్):**
రాష్ట్రంలో ఉద్యోగుల నూతన ఆరోగ్య పథకాన్ని పది రోజుల్లో ప్రారంభించాలని నిర్ణయించారు. ఉద్యోగులు తమ మూల వేతనంలో ఒకటిన్నర శాతం చందా ఇస్తే అంతే మొత్తంలో ప్రభుత్వం వాటాగా ఇచ్చేందుకు ఒప్పందం కుదిరింది. సచివాలయంలో సీఎస్ రామకృష్ణారావు అధ్యక్షతన ఉద్యోగుల హెల్త్‌కేర్ ట్రస్ట్ సమావేశం జరిగింది.ఉద్యోగులు, పెన్షనర్లు, వారి డిపెండెంట్లకు నగదు రహిత అపరిమిత వైద్య సేవలు అందేలా కొత్త ఈహెచ్ఎస్ పథకం ఉంటుందని ఉద్యోగ సంఘాలు తెలిపాయి. పోలీస్ శాఖకు

మిగతా 2లో

## ట్రంప్ చేతుల్లో మోదీ పగ్గాలు



**నాపై కేసులు పెట్టినా వెనక్కి తగ్గను**

**ఆ ట్రేడ్ డీల్ వల్ల నష్టపోనున్న దేశ రైతులు**

**నరేంద్ర మోదీపై తీవ్ర విమర్శలు చేసిన రాహుల్**

**రాహుల్ లోక్‌సభ సభ్యత్వాన్ని రద్దు చేయాలి**

**లోక్‌సభలో బీజేపీ ఎంపీ నోటీసు!**

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి12:**
ప్రధాని నరేంద్ర మోదీపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ విరుచుకుపడ్డారు. తనపై కేసులు పెట్టినా, ప్రివిలేజ్ మోషన్ దాఖలు చేసినా తాను పట్టించుకోనని అన్నారు. తాను దేశ రైతుల కోసం పోరాడుతానని తెలిపారు. అలాగే భారత్–అమెరికా ట్రేడ్ ద్వారా ప్రధాని

మిగతా 2లో

### మరో 114 రఫేల్
## యుద్ధ విమానాలు

**కొనుగోలుకు భారత రక్షణ శాఖ గ్రీన్ సిగ్నల్**

**రఫేల్ యుద్ధ విమానాల కొనుగోలుకు పచ్చజెండా**

**150కి చేరుకోనున్న రఫేల్ యుద్ధ విమానాలు**



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి12:**
త్రివిధ దళాల సామర్థ్యాలను మరింత బలోపేతం చేసే దిశగా రక్షణ శాఖ మరో కీలక నిర్ణయం తీసుకుంది. 3.60 లక్షల కోట్ల రూపాయల విలువైన ఆయుధాలు, సైనిక పరికరాల కొనుగోలుకు కేంద్రం పచ్చజెండా ఊపింది. ఈ మేరకు రక్షణశాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ నేతృత్వంలో సమావేశమైన డిఫెన్స్ అక్విజిషన్ కౌన్సిల్

మిగతా 2లో




### కదం తొక్కిన
## కార్మిక లోకం

**కార్మిక చట్టాలకు నిరసనగా బంద్ విజయవంతం**

**తెలంగాణలో పలుచోట్ల ఆందోళనలు, నిరసనలు**

లోపలి పేజీల్లో..



## అర్హులందరికీ అక్రిడిటేషన్ కార్డులు

**44వేలకు పైగా జర్నలిస్టులకు అవకాశం**

**పారదర్శకంగా అర్హులందరికీ న్యాయం**

**సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి** 7

### మూడో తరగతి నుంచే
## అందుబాటులోకి 'ఏఐ'

**కృత్రిమ మేధ రంగంలో భారత్ అభివృద్ధి**

**కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర** 2



### ఉద్యమకారులకు
## అన్యాయం

**ఊహించిన దానికి భిన్నంగా నిర్ణయాలు**


**అందుకే మళ్లీ పోరాటం చేయాల్సి వస్తోంది**

**కోదండరామ్ లాంటి వారు ఆలోచన చేయాలి**

**తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత** 6




## జాహ్నవికి భారీ పరిహారం



**పోలీస్ పెట్రోలింగ్ కారు ఢీకొని యువతి మృతి** 6

### ఎన్ని కార్పొరేషన్‌లు అయినా ఎగిరేది
## గులాబీ జెండాయే

**శేరిలింగంపల్లి నేతలతో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్**

**కేటీఆర్బీఆర్ఎస్‌లో చేరిన యువనాయకులు విజయ్‌కుమార్ రెడ్డి** 4



RNI NO : TELTEL/2023/86487

క్విక్ టుడే QUICK TODAY

శుక్రవారం 13 ఫిబ్రవరి 2026 quicktodaynews.com



తరువాయి పేజీ..



### 10 రోజుల్లో ఉద్యోగులకు

# కొత్త ఆరోగ్య పథకం

ఆరోగ్య భద్రత, ఎక్సైజ్ శాఖ సహాయత పథకాలను కూడా ఈహెచ్?ఎస్?లో చేర్చే విషయాన్ని ప్రభుత్వం పరిశీలిస్తుందని అన్నారు. ఏటా ఉద్యోగులు, పెన్షనర్ల చందా రూ.528 కోట్లు కానుండగా ప్రభుత్వం రూ.528 కోట్ల రూపాయలు ఇవ్వనుంది. నూతన ఈహెచఎస్ వివరాలను వైద్య ఆరోగ్య శాఖ ముఖ్య కార్యదర్శి క్రిస్టినా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.రాష్ట్రంలో లక్షా 44 వేల మంది ఉద్యోగులు, పెన్షనర్లతో పాటు వారి డిపెండెంట్లు 12 లక్షల 84వేల ఉన్నారని తెలిపారు. ఎంప్లాయిస్ హెల్త్ కేర్ ట్రస్ట్?లో ఉద్యోగ సంఘాల నుండి ఆరుగురు ప్రతినిధులు, పెన్షనర్ల నుండి ఇద్దరు సభ్యులుంటారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల నుంచి ఒకరిని ట్రస్టు సీఈవోగా నియమిస్తారు. త్వరలో మార్గదర్శకాలు రూపొందించడంతో పాటు భవిష్యత్తులో అవసరమైన మార్పులు, చేర్పులు చేయనున్నట్లు సీఎస్ తెలిపారు. ప్రభుత్వ రంగ సంస్థలు, మోడల్ స్కూల్స్, గురుకులాల సిబ్బందికి కూడా ఈహెచఎస్ వర్తింప చేయాలని ఉద్యోగ సంఘాలు కోరగా పథకం ప్రారంభమైన తర్వాత ట్రస్టులో తీర్మానం చేయవచ్చునని సూచించారు. పక్క రాష్ట్రాల్లో అత్యవసరంగా చికిత్స పొందినప్పుడు ఈహెచ్?ఎస్? వర్తింపజేసే విషయం కూడా పరిశీలిస్తామని తెలిపారు. నగదు రహిత వైద్య సేవల కోసం ఇప్పటి వరకు 515 ఆసుపత్రులను గుర్తించినట్లు అధికారులు వివరించారు. సమావేశంలో ఉన్నతాధికారులు సీవీ ఆనంద్, మహేష్ దత్ ఎక్కా, సందీప్ కుమార్ సుల్తానియా, ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు హాజరయ్యారు.ప్పుడు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, విశ్రాంత ఉద్యోగులకు నగదు రహిత ఆరోగ్య సేవలను రాజీవ్ ఆరోగ్యశ్రీ ట్రస్టు ద్వారా అమలు చేస్తున్నారు. .

# ఎర్రకోట దాడి వెనుక జైషే హస్తం

వెనుక జైషే హస్తం ఉందని, ఆ సంస్థ మహిళలతో ప్రత్యేకంగా ఒక ఉగ్రవాద విభాగాన్ని కూడా ఏర్పాటు చేసిందని ఈ నివేదిక స్పష్టం చేసింది. ఐరాస భద్రతా మండలికి చెందిన ఆల్–ఖైదా, ఐసిస్ ఆంక్షల పర్యవేక్షణ బృందం ఈ నివేదికను రూపొందించింది. 2025 నవంబర్ 9న ఢిల్లీ ఎర్రకోట వద్ద జరిగిన దాడిలో 15 మంది మరణించారని, ఈ ఘటనతో జైషే మహమ్మద్‌కు సంబంధం ఉన్నట్లు తమకు సమాచారం అందిందని పేర్కొంది. ఈ దాడితో పాటు మరికొన్ని దాడులకు జైషే బాధ్యత వహించినట్లు ఒక సభ్య దేశం తెలిపినట్లు నివేదికలో పొందుపరిచారు. అంతేకాకుండా జైషే చీఫ్, అంతర్జాతీయ ఉగ్రవాది మసూద్ అజార్ 2025 అక్టోబర్ 8న 'జమాత్ ఉల్–ముమినత' పేరుతో మహిళా విభాగాన్ని అధికారికంగా ప్రకటించినట్లు నివేదిక తెలిపింది. ఉగ్రవాద దాడులకు మద్దతు ఇవ్వడమే లక్ష్యంగా ఈ విభాగాన్ని ఏర్పాటు చేసినట్లు పేర్కొంది.

# ట్రంప్ చేతుల్లో మోదీ పగ్గాలు

మోదీ దేశాన్ని, రైతులను అమ్మేశారని ఆరోపించారు. ఈ క్రమంలో మోదీని రైతు వ్యతిరేకిగా అభివర్ణించారు. యూఎస్ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేతుల్లో నరేంద్ర మోదీ పగ్గాలు ఉన్నాయని ఎద్దేవా చేశారు. ఈ మేరకు ఎక్స్‌లో తాను మాట్లాడిన ఓ వీడియోను రాహుల్ పోస్టు చేశారు.రైతుల జీవనోపాధిని హరించే లేదా దేశ ఆహార భద్రతను బల హీనపరిచే ఏ వాణిజ్య ఒప్పందం అయినా అన్నదాతలకు వ్యతిరేకమే. రైతు వ్యతిరేక మోదీ ప్రభుత్వాన్ని ఆహార సరఫరాదారుల ప్రయోజనాలపై రాజీ పడనివ్వం.

### రాహుల్ లోక్‌సభ సభ్యత్వాన్ని రద్దు చేయాలి

లోక్ సభ ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ సభ్యత్వాన్ని రద్దు చేయాలంటూ బీజేపీ ఎంపీలు డిమాండ్ చేశారు. ఈ మేరకు లోక్ సభలో బీజేపీ ఓ నోటీసును ఫైల్ చేసినట్లు సమాచారం. అయితే, రాహుల్ గాంధీకి వ్యతిరేకంగా ప్రివిలేజ్ మోషన్ దాఖలు చేయలేదని తెలుస్తోంది. బడ్జెట్ సమావేశాల సందర్భంగా బుధవారం లోక్ సభలో రాహుల్ తన ప్రసంగంలో కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర ఆరోపణలు చేశారు. రైతుల ప్రయోజనాలకు వ్యతిరేకంగా కేంద్రం అమెరికాతో ట్రేడ్ డీల్ కుదుర్చుకుందని, ప్రధాని మోదీ దేశాన్ని అమెరికాకు అమ్మేశాడని తీవ్ర వ్యాఖ్యలు చేశారు.ఈ క్రమంలోనే రాహుల్ గాంధీ లోక్ సభ సభ్యత్వాన్ని రద్దు చేయాలంటూ నోటీసు ఇచ్చారు.

# సింగరేణి సీఎండీగా బుద్ధప్రకాశ్

భవన్‌లో అధికారిక బాధ్యతలు స్వీకరించారు. 2002 బ్యాచ్ తెలంగాణ కేడర్‌కు చెందిన బుద్ధ ప్రకాష్ గతంలో షెడ్యూల్డ్ కులాల అభివద్ధి శాఖకు ప్రభుత్వ కార్యదర్శిగా పనిచేశారు. రవాణా, భూమి రికార్డులు , సామాజిక సంక్షేమంలో విసత అనుభవం ఆయనకు ఉంది. రిజిస్ట్రేషన్ అండ్ స్టాంపుల కమిషనర్ , ఇన్‌స్పెక్టర్ జనరల్, సర్వే సెటిల్మెంట్లు అండ్ ల్యాండ్ రికార్డ్స్ కమిషనర్ , భూభారతి ప్రాజెక్ట్ డైరెక్టర్‌గా బాధ్యతలు నిర్వహించారు.

# మరో 114 రఫేల్ యుద్ధ విమానాలు

సంబంధిత ప్రతిపాదనలకు ఆమోదం తెలిపింది. డీఏసీ ఆమోదించిన ప్రతిపాదనల్లో 114 రఫేల్ యుద్ధ విమానాల కొనుగోలుకు గ్రీన్ సిగ్నల్ లభించింది. అదే విధంగా కాంబాట్ క్షిపణులు, ఎయిర్‌షిప్ ఆధారిత హై ఆల్టిట్యూడ్ సూడో శాటిలైట్ల కొనుగోలుకు అనుమతి లభించింది. వైభవ్ యాంటీ ట్యాంక్ మైన్స్, పీ–8ఐ విమానాల వంటి కీలక ఆయుధాలకు కూడా డీఏసీ ఆమోదం తెలిపింది. 'ఆత్మనిర్భర్ భారత'కు ఇది మరింత ఊతమిస్తుందని రక్షణశాఖ తెలిపింది. ఆపరేషన్ సిందూర్ సమయంలో పాకిస్థాన్‌కు వణుకు పుట్టించిన రఫేల్ యుద్ధ విమానాల కొనుగోలుకు డీఏసీ ఆమోదం తెలిపింది. మరికొన్ని రోజుల్లో ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మేక్రాన్ భారత్ పర్యటనకు రానున్న వేళ ఈ డీల్‌కు డీఏసీ అమోదం తెలిపింది. 'మేక్ ఇన్ ఇండియా'లో భాగంగా రఫేల్ విమానాలను భారత్‌లోనే తయారు చేసే విధంగా కేంద్రం ప్రయత్నాలు చేస్తోంది. విమానాల విడిభాగాల తయారీ కోసం రఫేల్ మాతృ సంస్థ డసో ఏవియేషన్‌తో భారత్ చర్చలు జరపనుంది. ఫ్రాన్స్‌తో ఈ ఒప్పందం కుదిరితే భారత వైమానిక దళంలో రఫేల్ యుద్ధ విమానాల సంఖ్య 150కు చేరుకుంటుంది. ప్రస్తుతం భారత వాయుసేన దగ్గర 36 రఫేల్ యుద్ధ విమానాలు ఉన్నాయి.కాంబాట్ క్షిపణుల ద్వారా సుదూర లక్ష్యాలను అత్యంత కచ్చితత్వంతో ఛేదించవచ్చని రక్షణశాఖ తెలిపింది. గగనతలంలో నిరంతరం నిఘా ఉంచేందుకు, ఇంటెలిజెన్స్ సమాచారం సేకరించేందుకు ఎయిర్‌షిప్ ఆధారిత హై ఆల్టిట్యూడ్ సూడో శాటిలైట్లు ఎంతో ఉపయోగపడతాయని వెల్లడించింది.

# పదిన్నరేళ్లు నేనే సీఎం

ఫోన్ ట్యాపింగ్ లేదని స్పష్టం చేశారు. ఢిల్లీలో మీడియా ప్రతినిధులతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడిన రేవంత్ రెడ్డి ఈ వ్యాఖ్యలు చేశారు. కేంద్రబడ్జెట్ లో తెలంగాణకు బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్టు వచ్చిందని, హైదరాబాద్ నగరాన్ని బుల్లెట్ ట్రైన్ హబ్ గా మారుస్తామని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. ఆ ప్రాజెక్టుకు సంబంధించిన ప్రతిపాదనలను కేంద్రమంత్రికి ఇచ్చామన్నారు. ఫ్యూచర్ సిటీ, ఎయిర్ పోర్టునకు సమీపంలో 500–700 ఎకరాలు ఇవ్వాలనుకుంటున్నామని వెల్లడించారు. అమీర్‌పేటలో ఎన్టీఆర్ విగ్రహం పెట్టితీరుతామని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. నందమూరి తారకరామారావుకు భారతరత్న ఇవ్వాలని ప్రతిపాదిస్తానని తెలిపారు. 2018లో తెచ్చిన నిబంధనల ప్రకారమే సింగరేణిలో టెండర్లు జరిగాయని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. సింగరేణి టెండర్లపై ప్రతి డాక్యుమెంట్ ను అసెంబ్లీలో పెడతానన్నారు. ఆరోపణలు తప్పని తేలితే కిషన్ రెడ్డి క్షమాపణలు చెబుతారా అని రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు. సింగరేణి సంస్థ అప్పులు తమ హయాంలో పెరగలేదన్నారు. కేసీఆర్? పెట్టిన బకాయిలే ఎక్కువగా ఉన్నాయని వివరించారు. సింగరేణి విషయంలో కేసీఆర్?ను కిషన్ రెడ్డి ఎందుకు ప్రశ్నించలేదన్నారు. మొత్తగా ఉన్నానని తనను మాత్రమే ఆయన ప్రశ్నిస్తున్నారని పేర్కొన్నారు."2029 ఏప్రిల్‌లో జమిలి ఎన్నికలు జరుగుతాయి. జమిలి ఎన్నికల్లోనే తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు ఉంటాయి. కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్టు వచ్చింది. బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్టు ప్రతిపాదనలు కేంద్రమంత్రికి ఇచ్చాము. ఫ్యూచర్‌సిటీ, ఎయిర్‌పోర్టు సమీపంలో 500–700 ఎకరాలు ఇవ్వాలనుకుంటున్నామని తెలిపారు. తన ప్రభుత్వంలో నూటికి నూరుశాతం ఫోన్ ట్యాపింగ్ లేదని రేవంత్ రెడ్డి అన్నారు. తాను ప్రజల అభిప్రాయాన్ని మాత్రమే తెలుసుకుంటానని ఆయన తెలిపారు. నాలుగు గోడల మధ్య జరిగే వ్యవహారం తనకు అవసరం లేదని వివరించారు. ఎస్ఐబీ ఫిర్యాదుతోనే కేసు దర్యాప్తు జరుగుతోందని వివరించారు. ఎస్ఐబీలో పరికరాల మాయంతోనే కేసు బయటపడిందన్నారు. కిషన్ రెడ్డి లేఖ రాస్తే ఫోన్ ట్యాపింగ్ కేసు కూడా సీబీఐకి ఇస్తామని రేవంత్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్?కు రాజకీయ ప్రత్యర్థులే తప్ప శత్రువులు లేరని రేవంత్ రెడ్డి చెప్పారు. కాళేశ్వరంపై సీబీఐ దర్యాప్తు కోరుతూ లేఖరాసి 6 నెలవుతుందని, కేంద్రం ఇంతవరకు ఎందుకు నిర్ణయం తీసుకోలేదని రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. విద్యుత్ కొనుగోలు వ్యవహారం కేసును త్వరలోనే సీబీఐకి ఇస్తామని ఆయన వెల్లడించారు. రాబోయే పదిన్నరేళ్ల పాటు తానే ముఖ్యమంత్రిగా కొనసాగుతానని, తనకు రాష్ట్రంలో ఎవరూ పోటీ లేరని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీలోనే కాకుండా, ప్రతిపక్షాల్లో కూడా తనకు పోటీ ఇచ్చే నాయకుడు లేడని స్పష్టం చేశారు. ఈ వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర చర్చకు దారితీశాయి. బీఆరఎస్ నేతల విమర్శలపై స్పందిస్తూ, తనను విమర్శించిన వారికే తాను సమాధానం ఇస్తున్నానని, ఎవరిపైనా వ్యక్తిగత కక్ష సాధించడం లేదని అన్నారు. "కేసీఆర్‌ను జైల్లో పెట్టాలనుకుంటే ఎప్పుడో పెట్టేవాడిని. కానీ, ఆయన ఫామ్‌హౌస్‌కే పరిమితమై స్వీయ శిక్ష విధించుకున్నారు. అలాంటి వ్యక్తిని జైల్లో వేయాల్సిన అవసరం నాకు లేదు" అని రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఫార్మా సిటీ కేసులో మనీ లాండరింగ్ ఆరోపణలు ఉన్నప్పటికీ కేటీఆర్‌ను ఈడీ ఎందుకు విచారించడం లేదని ఆయన ప్రశ్నించారు.సింగరేణి బొగ్గు గనుల కేటాయింపు వివాదంపై రాబోయే అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో పూర్తి వివరాలతో చర్చిస్తామని సీఎం తెలిపారు. కేంద్ర బొగ్గు శాఖ మంత్రిగా కిషన్ రెడ్డి ఈ వ్యవహారంలో వాస్తవాలను బయటపెట్టాలని డిమాండ్ చేశారు. ఇక కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతిపై సీబీఐ విచారణ కోరుతూ కేంద్రానికి లేఖ రాసినా ఇప్పటి వరకు ఎలాంటి స్పందన రాలేదని అన్నారు.



# కేంద్ర మంత్రులతో సీఎం భేటీ

ఉత్తమ్ కుమార్ రెడ్డి భేటీ అయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలను కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి దష్టికి వారు తీసుకెళ్లారు. వానాకాలం పంటకు (2025 ` 26 సీజన్) సంబంధించి తెలంగాణ రాష్ట్రం అదనంగా సేకరించిన 18 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ఎఫ్‌సీఐ తీసుకోవాలని కేంద్ర ఆహార, పౌర సరఫరాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషికి తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డితో కలిసి సీఎం రేవంత్ విజ్ఞప్తి చేశారు. అలాగే యాసంగి ధాన్యం సేకరణ గడువు రెండు నెలలు పొడిగించాలని ఆయన్ని వారు కోరారు. ఇక బాయిల్డ్ రైస్‌లో అయిదు శాతం నూకకు అనుమతించండాలని విజ్ఞప్తి చేశారు. అదే విధంగా భారత ఆహార సంస్థకు (ఎఫ్‌సీఐ) 2014 `15 వానా కాలంలో సరఫరా చేసిన బియ్యానికి సంబంధించి తెలంగాణకు బకాయి పెట్టిన రూ.1,468.94 కోట్లను వెంటనే విడుదల చేయాలని కేంద్ర మంత్రి జోషిని సీఎం రేవంత్, మంత్రి ఉత్తమ్ విజ్ఞప్తి చేశారు. వానా కాలం పంటకు సంబంధించి 53.73 లక్షల మెట్రిక్ టన్నులకు (ఎలఎంటీ) అనుమతించారని.. కానీ భారీగా పంట ఉత్పత్తి కావడంతో.. అదనంగా 18 ఎలఎంటీలు తాము సేకరించినందున ఆ మొత్తాన్ని 10 శాతం నూకతో ఎఫ్‌సీఐ సేకరించాలని కేంద్ర మంత్రికి వారు విజ్ఞప్తి చేశారు.



### కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో రేవంత్ భేటీ

మూసీ పునరుద్దరణలో భాగంగా హైదరాబాద్‌లో నిర్మించబోతున్న గాంధీ సరోవర్ ప్రాజెక్ట్‌కు హాజరు కావాలని కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌ను సిఎం రేవంత్ రెడ్డి కోరారు.అలాగే ఈ ప్రాజెక్టుకు అవసరమైన రక్షణ భూములను బదలాయించాలని వేడుకున్నారు. ఢిల్లీలో సీఎం రేవంత్‌రెడ్డి రెండో రోజు పర్యటన కొనసాగుతోంది. గురువారం ఉదయం దేశ రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. ఫిబ్రవరి చివరి వారంలో నిర్వహించే గాంధీ సరోవర్ ప్రాజెక్టు శంకుస్థాపన కార్యక్రమానికి హాజరు కావాలని కేంద్ర మంత్రికి సీఎం విజ్ఞప్తి చేశారు. ఈసా.. మూసీ నదుల సంగమ స్థలంలో కార్యక్రమం చేపడుతున్నట్లు రక్షణ మంత్రికి సీఎం వివరించారు. అంతకు ముందు.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతో భేటీ అయ్యారు. రాష్ట్ర రాజకీయాలు, పరిపాలన అంశాలపై పార్టీ పెద్దలతో చర్చించారు.

### మామునూరు ఎయిర్‌పోర్టు పనులు ప్రారంభించండి

వరంగల్ మామునూరు ఎయిర్‌పోర్టు పనులు త్వరగా ప్రారంభించాలని సిఎం రేవంత్ రెడ్డి కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడిని కోరారు. రాష్ట్రంలో నాలుగు కొత్త ఎయిర్‌పోర్టుల అభివద్ధి కోసం అవసరమైన అనుమతులు, సహాయం కోరారు. భేటీలో మామూనూరు , కొత్తగూడెం, అంతర్గాం, ఆదిలాబాద్ ఎయిర్‌పోర్టులకు సంబంధించిన పలు అంశాలు చర్చకు వచ్చాయి. మామూనూరు విమానాశ్రయానికి భూ సేకరణ పూర్తి కావడంతో, అవసరమైన నిర్మాణ పనులు వెంటనే చేపట్టాలని కేంద్ర మంత్రికి సీఎం రేవంత్ రెడ్డి వినతి చేశారు.

### మూడో తరగతి నుంచే

# అందుబాటులోకి 'ఏఐ'

**కృత్రిమ మేధ రంగంలో భారత్ అభివృద్ధి**

**కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెల్లడి**

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి12:** కృత్రిమ మేధస్సు (ఏఐ) విధానాన్ని భారతదేశంలోని విద్యార్థులందరికీ చేరువ చేస్తామని కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెల్లడించారు. ప్రపంచవ్యాప్తంగా విద్య సహా అన్ని రంగాల్లో ఏఐ విస్తరిస్తోందని అన్నారు. దేశంలో 30 కోట్ల మంది విద్యార్థులు ఉన్నారని, 3వ తరగతి విద్యార్థుల నుంచి ఆధునాతన పరిశోధనలు నిర్వహించే విద్యార్థుల వరకు కృత్రిమ మేధను అందుబాటులోకి తీసుకువస్తామని అన్నారు. ఢిల్లీలో జరిగిన ఏఐ–కాంక్లేవ్–2026 సదస్సులో పాల్గొన్న ధర్మేంద్ర ప్రధాన్ మాట్లాడుతూ, కృత్రిమ మేధ రంగంలో భారత్ అభివృద్ధి చెందుతోందని అన్నారు. మన వద్ద మేధో సామర్థ్యానికి లోటు లేదన్నారు. కృత్రిమ మేధకు సంబంధించి పలు పరిశోధనలు జరుగుతున్నట్లు తెలిపారు. ఏఐకి సంబంధించిన పరిశోధనలు, కొత్త ఆవిష్కరణలను సృష్టించడంలో సాంకేతిక సంస్థలు నిమగ్నమయ్యాయని అన్నారు.



# ఓటరు తీర్పు ఎటువైపు?

ప్రక్రియ ప్రారంభంకానుంది. ఆ తర్వాత బ్యాలెట్ బాక్సుల్లోని ఓట్లు లెక్కిస్తారు. పోలింగ్ కేంద్రం వారీగా 25 బ్యాలెట్ పత్రాలని ఒక బండిల్‌గా చేసి లెక్కింపు చేపట్టనున్నారు. ఒక్కో రౌండ్‌కు 40 కట్టలు అంటే వెయ్యి ఓట్లను కౌంటింగ్ టేబుల్‌కు పంపిస్తారు. ఓట్లను ఏజెంట్లకు చూపించి అభ్యర్థుల వారీగా ట్రేలో వేస్తారు. అభ్యర్థులకు వచ్చిన ఓట్లను 100 చొప్పున బండిల్ చేస్తారు. రౌండ్లు, టేబుళ్ల వారీగా అభ్యర్థులు నోటా, చెల్లని ఓట్ల వివరాలు నమోదు చేసి చివరకి ఫలితాలు ప్రకటించనున్నారు.ఓట్ల లెక్కింపు కోసం సూపర్‌వైజర్లు, అసిస్టెంట్లని రాష్ట్ర ఎన్నికల సంఘం శిక్షణ ఇచ్చింది. కౌంటింగ్ కేంద్రాల పరిసరాల్లో 163 సెక్షన్ అమల్లో ఉంటుంది. కౌంటింగ్ సూపర్‌వైజర్లు, అసిస్టెంట్లు, అభ్యర్థులు, వారి ఏజెంట్లకు మాత్రమే ఓట్ల లెక్కింపు కేంద్రాల్లోకి అనుమతి ఉంటుందని ఎస్?ఈసీ స్పష్టంచేసింది. మొబైల్ ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ వస్తులకు కౌంటింగ్ కేంద్రాల్లోకి అనుమతి లేదని తెలిపింది. ఓట్ల లెక్కింపు ప్రక్రియను వెబ్‌కాస్టింగ్ ద్వారా ఎస్?ఈసీ, డీజీపీ, కలెక్టర్ల కార్యాలయాల్లో ఉన్నతాధికారులు పరిశీలించనున్నారు. బుధవారం జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో పట్టణాలు, నగరాలన్నీ కలిపి 73.01 శాతం పోలింగ్ నమోదైంది. మరోవైపు మక్తల్ మున్సిపాలిటీలో మొత్తం వార్డుల సంఖ్య 16. సంబంధిత కౌన్సిలర్ స్థానాలకు ప్రధాన పార్టీల అభ్యర్థులు నామినేషన్లు వేశారు. ఈ క్రమంలో పోలింగ్‌కు ఒక రోజు ముందు అంటే ఫిబ్రవరి 10వ తేదీన 6వ వార్డు నుంచి పోటీ చేస్తున్న బీజేపీ అభ్యర్థి ఎరుకలి మహదేవప్ప అనే వ్యక్తి ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకోవడంతో దుమారం చెలరేగింది. ఆ వెంటనే బీజేపీ నాయకులు బాధిత కుటుంబాన్ని పరామర్శించి, కాంగ్రెస్? నాయకుల బెదిరింపుల వల్లే మహదేవప్ప చనిపోయారని ఆరోపణలు చేశారు. కేంద్రమంత్రులు బండి సంజయ్, కిషన్ రెడ్డి, ఎంపీ డీకే అరుణ, బీజేపీ చీఫ్ రామచందర్?రావు దీనిని కాంగ్రెస్ చేసిన హత్యనే అని ఆరోపించారు. ఆ వెంటనే పరిస్థితిని గమనించిన ఎన్నికల అధికారులు వార్డులో ఎన్నికను వాయిదా వేశారు. దీంతో మక్తల్?లో మున్సిపల్ ఎన్నికలు రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. ఈ నేపథ్యంలో 6వ వార్డు ఎన్నికలు ఎప్పుడు నిర్వహిస్తారు? అసలు ఛైర్మన్, వైస్‌ఛైర్మన్ ఎన్నిక ఈ నెల 16వ తేదీన ఉంటుందా? ఉండదా? అనే విషయాలు ప్రస్తుతం ఆసక్తికరంగా మారాయి.మక్తల్ 6వ వార్డు తప్ప బుధవారం మిగతా 15 చోట్ల ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. స్టేట్? ఎలక్షన్? కమిషనర్? నిబంధనల ప్రకారం బుధవారం 15 వార్డులకు నిర్వహించిన ఎన్నికలకు సంబంధించి ఓట్ల లెక్కింపు ప్రక్రియ సాధారణంగానే ఈ నెల 13న కొనసాగనుంది. లెక్కింపు అనంతరం ప్రధాన రాజకీయ పార్టీల బలబలాలు బయటపడనున్నాయి. ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలను దృష్టిలో ఉంచుకొని, ఫలితాల రోజు అంటే ఫిబ్రవరి 13న మూడు అంచెలతో పోలీసుల భద్రత మరింత కట్టుదిట్టంగా, పటిష్ఠంగా ఏర్పాటు చేస్తున్నారని సమాచారం.6వ వార్డు ఎన్నిక, ఫలితం మున్సిపల్ ఛైర్మన్ ఎన్నికలో కీలకం అయితే చందాపూర్, తిరుమలాపూర్ గ్రామ ఓటర్లతో పాటు బరిలో నిలిచే అభ్యర్థుల ఖర్చు అమాంతం రెట్టింపు అయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి.